# దొరసాని



మీన రెంటచింతల

# దొరసాని

మీన రెంటుచింతల

Copyright © 2014 Meena Rentachintala
All rights reserved.

మా నాన్నకు ప్రేమతో...

విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | మొదటి భాగం | పేజీ 1 |
| 2. | రెండవ భాగం | పేజీ 13 |
| 3. | మూడవ భాగం | పేజీ 25 |
| 4. | నాల్గవ భాగం | పేజీ 37 |
| 5. | ఐదవ భాగం | పేజీ 47 |
| 6. | ఆరవ భాగం | పేజీ 59 |
| 7. | ఏడవ భాగం | పేజీ 71 |
| 8. | ఎనిమిదవ భాగం | పేజీ 84 |
| 9. | తొమ్మిదవ భాగం | పేజీ 96 |
| 10. | పదవ భాగం | పేజీ 108 |
| 11. | పదకొండవ భాగం | పేజీ 121 |
| 12. | పన్నెండవ భాగం | పేజీ 133 |
| 13. | పదమూడవ భాగం | పేజీ 148 |
| 14. | పదనాల్గవ భాగం | పేజీ 154 |
| 15. | పదిహేనవ భాగం | పేజీ 167 |
| 16. | పదహారవ భాగం | పేజీ 184 |
| 17. | పదిహేడవ భాగం | పేజీ 199 |
| 18. | పద్దెనిమిదవ భాగం | పేజీ 201 |
| 19. | పంతొమ్మిదవ భాగం | పేజీ 213 |
| 20. | ఇరవైయ్యవ భాగం | పేజీ 225 |
| 21. | ఇరవై ఒకటవ భాగం | పేజీ 236 |
| 22. | చివరి భాగం | పేజీ 247 |

నా జానకిలాంటి ఆడపిల్లలందరికీ నా ఈ నవల
అంకితం.

# దొరసాని

"మిమ్మల్ని యం.డి. పిలుస్తున్నారు, విహారీ."

పర్చేజింగ్ డిపార్ట్‌మెంట్‌లో స్టాక్ ఇన్‌పుట్ అవుట్‌పుట్ ఇన్వెంటరీ తీసుకుని వస్తున్న విహారికి, ఆఫీసులో అడుగు పెట్టగానే కొలీగ్ వ్యాస్ ఎదురుపడి ఆ మెసేజ్ అందజేసాడు.

బిజినెస్‌లోని బిజీ నెస్ అంతా ఫుల్ స్వింగ్‌లో దర్శనమిచ్చే సమయమది.

పన్నెండు గంటలు కావస్తుంది.

టైప్‌రైటర్‌ల పైన నిశ్శబ్దంగా ఎగురుతున్న వేళ్ళు ఇన్‌వెంట్‌చేస్తున్న ట్యూన్ లేని సంగీతాలూ, పేపర్ల రఫ్లింగ్‌లూ, జోళ్ళలో బంధించబడిన అడుగుల చప్పుళ్ళూ, స్టాఫ్ పని చేస్తూనే చెప్పుకుంటున్న కబుర్లూ – ఆఫీసులోని వాతారణం ప్లెజెంట్‌గా ఉంది.

"ఎందుకట?"

విహారి కో-స్టాఫ్‌ను చిరునవ్వుతో పలుకరిస్తూనే అడిగాడు.

"తెలీదు."

విహారి చేతిలో వున్న ఫైల్‌తో సహా యం.డి. గదివైపు నడిచాడు. అతను పర్‌చేజింగ్ డిపార్ట్‌మెంట్‌కు మేనేజర్‌గా పనిచేస్తున్న కొద్ది కాలంలోనే తన పనిలో చూపిన ప్రతిభ, డైనమిజం, నిర్ణయాలు తీసుకోవడంలోని వివేకం, వేగం చెప్పుకోదగినవి.

వాటిని కన్సిడర్‌చేసి అతన్ని రిటైర్ అవ్వబోతున్న ప్రస్తుత జీ.యం. అనీల్ స్థానంలో ప్రమోట్ చేయడం గురించి టాప్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్టు తన చెవిని కూడా సోకింది.

ఆ విషయం గుర్తొచ్చి యం.డి ఆఫీసును దాచేస్తున్న స్వింగ్‌డోర్స్ పైన ముని వేళ్ళతో తడుతున్నప్పుడు అతని పెదవులపైన సన్నని చిర్నవ్వు మెరిసింది.

"మే ఐ కమిన్, సర్?"

అందులోనూ ఆ కంపెనీ తయారుచేసే కాస్మటిక్స్‌లో వాడే గంధపుచెక్కను కొనడం విషయంలో అతను చురుగ్గా, ఎంతో తెలివిగా తీసుకున్న నిర్ణయాలవల్ల రీసెంట్‌గా కంపనీకి కొన్ని లక్షల్లో లాభించింది–మిగులు రూపంలో.

"యస్!"

విహారి లోనికి నడవగానే అతని వెనకాల డోర్ మెత్తగా మూసుకుంది. అతనికోసమే ఎదురుచూస్తున్నట్టున్న యం.డి. అతన్ని చూడగానే కుర్చీ చూపించి, తను టేబుల్ అంచున కూర్చున్నాడు.

ఆ ఇన్‌ఫార్మాలిటీ విహారికి కొత్త కాదు.

ఆయన మరో పది నిముషాల్లో ప్రపోజ్ చేయబోతున్న విషయంలో ముఖ్యంగా అది కూడా ప్రధాన పాత్ర వహించిందని అతనికి తెలుసు.

"జానకి ఎలా ఉంది?"

మామూలుకన్నా ఎత్తుగా, దానికి తగ్గట్టు లావుగా ఉంటాడు రాఘవరత్నం. అది కెమ్‌కో కెమికల్స్ యం.డి.గా అతని పదవికి కావలసిన అథారిటీ తెచ్చిపెట్టింది. అప్పుడప్పుడే వస్తున్న బట్టతల, ఎప్పుడో వచ్చేసిన ఆరుపదుల వయస్సును తెలియనివ్వదు. చెవుల దగ్గర, అక్కడక్కడ నెరసిన జుత్తు, అనుభవం నిండిన తీక్షణమైన కళ్ళు జీవితంలో అతను సాధించిన వివేచనను తెలుపుతున్నాయి.

"బావుంది." ఆమె గురించి చెప్తున్నప్పుడు విహారి మొహంలో మెరిసిన ఆనందం చూడగానే రాఘవరత్న కళ్ళలో భావం మెత్తబడి సున్నితమైంది.

ఆ క్షణంలో విహారిలో అతను చూసింది ఆనందమే కాదు, అంతకు మించిన గౌరవం.

రాఘవ అతని భుజం తట్టి టేబుల్‌మీద నుండి దిగి చుట్టూ తిరిగివెళ్ళి విహారికి ఎదురుగా తన చైర్‌లో కూర్చున్నాడు. టేబుల్ సొరగు తెరిచి అందులో నుండి ఒక కవరు బైటకు తీశాడు.

దాన్ని విహారికి అందిస్తూ, "నిన్న బోర్డు మీటింగ్‌లో నిన్ను జీ.యం. చేయాలని ప్రపోజ్ చేశాను. ఎక్కువ అపోజిషన్ లేకుండానే రిసల్యూషన్ వెంటనే పాస్ అయ్యింది. కంగ్రాట్స్."

"థ్యాంక్స్ సర్," వినయంగా అంటూ విహారి కవరందుకుని లోని పేపర్ బైటికి తీశాడు.

"జీ.యం. పోస్ట్ గురించి నేను నీకు ఎక్కువ చెప్పనవసరం లేదు. నీ డైనమిజం, పనిలో సిన్సియారిటీ మాకు తెలుసు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నీలో ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకో. అంతకన్నా నేనింక ఏం చెప్పలేను." అన్నాడు రాఘవరత్న.

విహారి లేచి రాఘవ దగ్గరకు నడిచాడు.

"థ్యాంక్స్ ఎ లాట్, సర్!"

రాఘవ తనూ లేచి విహారి చెయ్యందుకున్నాడు. తలెత్తి తనకన్నా రెండు ఇంచీల పైనున్న అతని మొహంలోకి చూశాడు.

"సరే మరి." చెప్పాడు.

'సరే మరి అంటే పూర్తి కాంప్లిమెంట్ తను జీ.యంగా సత్తా చూపించుకున్న తర్వాత వస్తుందన్నమాట' విహారి రాఘవ రూంలోనుండి బైటికి నడుస్తూ అనుకున్నాడు.

'పోనీలే' అతను చేతిలోని కవరూ, ఫైల్స్ చేతులు మార్చి

సన్నగా నవ్వుకున్నాడు–'సరే మరి. అలాక్కానీ'

*                    *                    *

విహారి ఇంటికొచ్చేసరికి ఇల్లు నిశ్శబ్దంగా ఉంది. హాలూ, కిచనూ, టీ.వీ రూములోకి తొంగి చూశాడు. ఎవ్వరూ కనిపించలేదు.

అతని కనుబొమలు ముడిపడ్డాయి. పల్చటి కోపం అతని మొహంలో తరట్లాడింది.

ఇంటికొచ్చేసరికి ఎవరో ఒకరు ఎదురొచ్చి స్వాగతం చెప్పాలని కాదు కానీ...

"జానకీ" అతను పిల్చేలోపే చేతిలో బట్టల్తో ఆమె పైఅంతస్థునుండి హాల్లోకి ఒకవైపున ఉన్న మెట్లు దిగి వస్తూ కనిపించింది.

అతన్ని చూడగానే చివర రెండు మెట్లు గబగబా దిగి "వచ్చేశారా?" అంటూ చేతిలోని బెడ్‌షీట్లు, పిల్లో కవర్లూ పక్కనే ఉన్న సోఫాలో పడేసి హడావిడిగా ఎదురువచ్చింది.

విహారి మొహం వికసించింది. "పిల్లలేరి?" అడిగాడు సోఫాలో కూలబడి.

జానకి ఫ్రిజ్‌లో నీళ్ళ బాటిల్ తీసుకుని వచ్చింది. ఆ సీసా, గ్లాసూ అతనికి అందించి వంటగదివైపు నడిచింది. "స్కూల్లో ఏదో ఫంక్షన్‌కు రిహార్సల్స్ ఉన్నాయి, రాజా లేట్‌గా వస్తాడని వాళ్ళ టీచర్ ఫోన్ చేసింది."

"చంటి?" విహారి ఆమె వెనకాలే వంటగదిలోకి నడుస్తూ అడిగాడు.

"ఇంకేంపనుంది? ఇల్లు పట్టేనా, వాకిలా? పొద్దున్న లేస్తే పక్కిల్లేగా? అక్కడే ఉంటాడు. నేనంటే వాడికంత శత్రుత్వం ఎందుకో?" అంది.

విహారి నవ్వాడు. "వాడ్ని తీసుకొస్తాను."

"ఇందాక కళ్యాణి వచ్చింది." జానకి చెప్పింది.

"ఆహాఁ"

"తనెప్పుడొచ్చినా మీరుండట్లేదని కోప్పడింది."

"నేనింట్లో లేని టైం చూసుకుని వస్తే నేనేం చేయను?" విహారి అన్నాడు.

"మీరు కావాలనే ఆమెను తప్పించుకుని తిరుగుతున్నారట." అన్నది జానకి.

విహారి జానకి వెనగ్గా వచ్చి నిలబడి ఆమె నడుం చుట్టూ చేతులు వేసాడు.

"నిజమేనేమో, అలాగే చేస్తున్నానేమో."

జానకి నవ్వింది.

విహారి చేతులు తీసేస్తూ అడిగింది–"ఇవాళ మీకు కాఫీ తాగాలని ఉందా లేదా?"

"లేదు." విహారి ఆమెను ఇంకా గట్టిగా హత్తుకుంటూ చెప్పాడు.

"ఇవాళ భోజనాలు చేశాక వాళ్ళింటికి వెళ్దామా? వచ్చే సోమవారం చంటిగాడి పుట్టినరోజుకు కల్యాణినీ, ఆమె హజ్బెండ్‌నూ డిన్నర్‌కు పిల్చి వద్దాం."

"నీ ఇష్టం." చెప్పి విహారి జానకిని వదిలేసి తలుపు దగ్గరకు నడిచాడు. "చంటిగాడ్ని తీసుకొస్తాను."

"కాఫీ?"

"ఇప్పుడే వస్తాను."

* * *

"జీ.యం."

పల్చటి ఊపిరి మెల్లగా కదుల్తున్న రాత్రి గాలిలో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dorasani**

* * *